తెలుగు దినపత్రిక
ప్రభాత
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 88
పేజీలు : 4
వెల : 4
మల్కాజిగిరి
బుధవారం, 11-10-2023


విలేకర్లు కావలెను
జయభేరి దినపత్రిక,
జయభేరి ఛానల్ లో
నిఖార్సైన జర్నలిస్టులుగా
నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా ?
మీ కలాలకు పదును పెట్టండి....
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me



# వచ్చేది బీజేపీ రాజ్యమే

✍ జయభేరి, అదిలాబాద్, అక్టోబరు 10

తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఉండాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణకు ఒరిగిందేమీ లేదని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో తెలంగాణ బీజేపీ నిర్వహించిన తెలంగాణ జనగర్జన సభలో అమిత్ షా పాల్గొని మాట్లాడారు. మనం ఇక్కడ నినదిస్తే హైదరాబాద్‌లో ఉన్న కేసీఆర్‌కు వినపడాలని మిగతా 2 లో



తెలంగాణ ఎన్నికల షెడ్యూల్ వచ్చేసింది. అధికారికంగా ఎన్నికల ప్రక్రియ మొదలైంది. మొన్నటి వరకు ఓ లెక్క ఉంటే... ఇక నుంచి మరోలెక్క అన్నట్లు ప్రధాన పార్టీల అడుగులు వేసేందుకు సిద్ధమవుతున్నాయి. వ్యూహాలకు ప్రతివ్యూహాలు.. కౌంటర్లకు రీకౌంటర్లు... విమర్శలకు ప్రతివిమర్శలు... అటు నుంచి సౌండ్... ఇటు నుంచి రీసౌండ్... సెటైర్లు.. సీరియస్ కామెంట్స్... అబ్బో ఇలా ఒకటి కాదు...ఎన్నెన్నో సిత్రాలు ఇక చూడాల్సిందే..! రాజకీయ పార్టీలు వేసే ప్రతి అడుగు పక్కాగానే కాదు ప్లాన్ తోనూ ఉంటుంది..! ఎన్నికల నగారా మోగటంతో... సింగిల్ గా వచ్చేవారు ఎవరు ..? దోస్తీ కట్టి బస్తీమే సవాల్ అనేది ఎవరు..? పొత్తు పొడుపులుంటాయా..? వార్ వన్ సైడ్ అవుతుందా..? లేక టగ్ ఆఫ్ వార్ ఉంటుందా..?వంటి ముచ్చట్లు తెలంగాణ పాలిటిక్స్ ను రసవత్తరంగా మార్చటం ఖాయమనే అనిపిస్తోంది. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు నవంబర్ 30వ తేదీన ఎన్నికలు జరగబోతున్నాయి. రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో [2014, 2018]. బీఆర్ఎస్ విక్టరీ కొట్టి కుర్చీపై పాగా వేసింది.

2 లో

# ఇక మరో లెక్క.. ఎన్నికల సమరం



# ఎన్నికల కోడ్ అమలుకు ప్రత్యేక స్క్రీనింగ్ కమిటీ ఏర్పాటు

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

✍ జయభేరి, హైదరాబాద్, అక్టోబర్ 10 :

రాష్ట్రంలో జరుగనున్న శాసన సభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని మరింత పకడ్బందీగా అమలుచేసేందుకుగాను ప్రత్యేకంగా స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎం.సి.సి ) అమలుకై వచ్చే ప్రతిపాదనలను పరిశీలించేందుకు ఈ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం సూచనలమేరకు ఏర్పాటు చేసిన ఈ కమిటీకి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చైర్మన్ గా, ఆయా ప్రతిపాదనలకు సంబంధించి సంబంధిత కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సభ్యులుగా, జీఏడీ కార్యదర్శి సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఎంసీసీ అమలు ప్రతిపాదనలను ఈ కమిటీ పరిశీలించి ముఖ్య ఎన్నికల అధికారి ద్వారా కేంద్ర ఎన్నికల సంఘానికి ప్రతిపాదిస్తుందని నేడు జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు నెం. 1414 లో పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎమ్.సి.సి) స్క్రీనింగ్ కమిటీల ఏర్పాటుకు జి.ఓ. నెం.1414 జారీ చేసింది. ఎన్నికల సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియంత్రణ, అమలుకు సంబంధించిన ప్రతిపాదనలు పరిశీలించడానికి సంబంధిత శాఖల వారీగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, సాధరణ పరిపాలన విభాగానికి చెందిన కార్యదర్శులతో కమిటీ ఏర్పాటు చేసుకోవాలని ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఈ స్క్రీనింగ్ కమిటీ ఎలక్షన్ కమిషన్ కు ప్రతిపాదించే అంశాలపై కమిటీ సభ్యులు పరిశిలించి తగు నిర్ణయాల కోసం ఎలక్షన్ కమిషన్ కు ప్రతిపాదిస్తారు.



# జైల్లో చంద్రబాబు.. ప్రజల్లో వైసీపీ..

✍ జయభేరి, విజయవాడ, అక్టోబరు 10 :

టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు జైలుకెళ్లి నెల దాటిపోయింది. ఏసీబీ కోర్టు మొదలుకుని సుప్రీం కోర్టు వరకు పిటిషన్లపై పిటిషన్లు దాఖలైనా ఫలితం మాత్రం దక్కడం లేదు. ఈ పరిస్థితి ఎన్నాళ్లు ఉంటుందో కూడా తెలియడం లేదు. మరోవైపు వైసీపీ రోడ్లపైకి వచ్చేందుకు భారీ షెడ్యూల్ ప్రకటించింది. ఏపీలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. చంద్రబాబు నాయుడు జైలుకెళ్ళి నెల దాటింది. బాబును జైలుకు పంపిన సరిగ్గా నెల రోజులు పూర్తైన రోజే విజయవాడలో సిఎం జగన్ భారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మండల స్థాయి నుంచి మంత్రుల వరకు అన్ని స్థాయిల్లో ప్రజా ప్రతినిధులతో భారీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. త్వరలో మరో నాలుగు కార్యక్రమాలను చేపడుతున్నట్టు ప్రకటించారు. ఆ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.నాలుగున్నరేళ్ల కాలంలో జగన్ చేపట్టిన ఏ పథకాల కోసం బహిరంగ సభ ఏర్పాటు చేసి మరి ప్రకటించిన దాఖలాలు లేవు. బాబు నెల రోజుల జైలు జీవితం పూర్తైన రోజే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం కూడా యాధృచ్ఛికం కావొచ్చు. ఈ క్రమంలో సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన నాలుగు కార్యక్రమాలు జనవరి వరకు కొనసాగనున్నాయి. దాదాపు 90రోజుల షెడ్యూల్‌ను సిఎం జగన్ ప్రకటించారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పక్కాగా అమలయ్యేలా చూడాలని సిఎం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత ఉపయోగం జరగాలన్నారు. సెప్టెంబర 30న ప్రారంభించిన కార్యక్రమం నవంబర్ 10 వరకు జరుగుతుంది. రాష్ట్రంలో ఏ ఒక్క కుటుంబం కూడా వ్యాధుల బారిన పడకూడదనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.రాష్ట్రంలోని 15,500సచివాలయాల పరిధిలో పట్టణాలు, గ్రామాల్లో 15వేల క్యాంపులు నిర్వహిస్తామన్నారు. కోటి 60లక్షల ఇళ్లను కవర్ చేయనున్నట్టు చెప్పారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరిని జల్లెడ పట్టి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని చికిత్సలు అందించనున్నారు.వాలంటీర్లు, ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆశా మిగతా 2 లో

# ఇజ్రాయిల్ కు అండగా ఉంటాం

✍ జయభేరి, న్యూఢిల్లీ, అక్టోబరు 10

ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహూతో భారత ప్రధాని నరేంద్రమోడీ ఫోన్‌కాల్ లో మాట్లాడారు. ఇజ్రాయిల్‌హమాస్ ఉగ్రవాదుల మధ్య యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో భారతదేశం అన్ని రూపాల్లో ఉగ్రవాదాన్ని ఖండిస్తోందని నరేంద్రమోడీ అన్నారు. ఈ విషయాన్ని ప్రధాని స్వయంగా ఎక్స్(ట్విట్టర్)లో పోస్ట్ చేశారు.నెతన్యాహుతో ఫోన్ కాల్ లో మాట్లాడానని, ఈ క్లిష్ట సమయంలో భారత్ ఇజ్రాయిల్ కి అండగా ఉంటుందని, భారత దేశం అన్ని రూపాల్లోని తీవ్రవాదాన్ని ఖండిస్తోందని పోస్టు చేశారు. అంతకుముందు శనివారం ఇజ్రాయిల్‌పై హమాస్ మెరుపుదాడి తర్వాత భారత ప్రధాని మోడీ ఇజ్రాయిల్ కి అండగా ఉంటామని ప్రకటించారు. చాలా మంది ప్రజలు చనిపోవడం తనను షాక్‌కి గురిచేసిందని అన్నారు.ఇజ్రాయిల్, హమాస్ పోరులో ఇప్పటి వరకు 1600 మంది చనిపోయారు. హమాస్ దాడిలోా 900 మంది ఇజ్రాయిల్ పౌరులు చనిపోగా.. గాజా స్ట్రిప్ పై ఇజ్రాయిల్ జరిపిన దాడిలో 700 మందికి పైగా ప్రజలు మరణించారు. మరోవైపు తీవ్ర




ఉగ్రదాడికి గురైన ఇజ్రాయిల్ కి పలు దేశాలు అండగా నిలుస్తున్నాయి. అమెరికా, యూకే, భారత్, జర్మనీ, కెనడా దేశాధినేతలు అండగా ఉంటామని ప్రకటించాయి.

# చంద్రయాన్ ముగిసింది గగన్ యాన్ మొదలైంది

✍ జయభేరి, బెంగళూరు :

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో బృహత్తర ప్రయోగానికి సిద్ధమవుతోంది. చంద్రయాన్ 3, ఆదిత్య ఎల్ 1 ప్రయోగాల విజయవంతంతో ఇస్రో అంతరిక్ష ప్రయోగాలపై రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తోంది. ఇందులో భాగంగానే అంతరిక్షంలోకి వ్యోమగాముల్ని పంపేందుకు ప్రయత్నాలు చేస్తోంది. దీని కోసం గగన్‌యాన్ ప్రాజెక్టును చేపట్టింది. ఈ ప్రాజెక్టులో క్రూ మాడ్యుల్ అత్యంత కీలకమని మిగతా 2 లో



# ఇక మరో లెక్క.. ఎన్నికల సమరం

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 10 :**

తెలంగాణ ఎన్నికల షెడ్యూల్ వచ్చేసింది. అధికారికంగా ఎన్నికల ప్రక్రియ మొదలైంది. మొన్నటి వరకు ఓ లెక్క ఉంటే... ఇక నుంచి మరోలెక్క అన్నట్లు ప్రధాన పార్టీల అడుగులు వేసేందుకు సిద్ధమవుతున్నాయి. వ్యూహాలకు ప్రతివ్యూహాలు.. కౌంటర్లకు రీకౌంటర్లు... విమర్శలకు ప్రతివిమర్శలు... అటు నుంచి సౌండ్... ఇటు నుంచి రీసౌండ్... సెటైర్లు.. సీరియస్ కామెంట్స్... అబ్బో ఇలా ఒకటి కాదు...ఎన్నెన్నో సిత్రాలు ఇక చూడాల్సిందే..! రాజకీయ పార్టీలు వేసే ప్రతి అడుగు పక్కాగానే కాదు ప్లాన్ తోనూ ఉంటుంది..! ఎన్నికల నగారా మోగటంతో... సింగిల్ గా వచ్చేవారు ఎవరు ..? దోస్తీ కట్టి బస్తీమే సవాల్ అనేది ఎవరు..? పొత్తు పొడుపులు ఉంటాయా..? వార్ వన్ సైడ్ అవుతుందా..? లేక టగ్ ఆఫ్ వార్ ఉంటుందా..? వంటి ముచ్చట్లు తెలంగాణ పాలిటిక్స్ ను రసవత్తరంగా మార్చటం ఖాయమనే అనిపిస్తోంది.రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు నవంబర్ 30వ తేదీన ఎన్నికలు జరగబోతున్నాయి. రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో(2014, 2018)... బీఆర్ఎస్ విక్టరీ కొట్టి కుర్చీపై పాగా వేసింది. అయితే గత ఎన్నికల నాటి పరిస్థితులతో పోల్చితే... ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు కంప్లీట్ గా వేరుగా ఉన్నాయి. ఆ ఎన్నికల్లో రెండు ప్రధాన పార్టీల మధ్యే పోరు అన్నట్లు సాగిపోయింది...! కానీ ఈసారి జరిగే ఎన్నికల్లో మాత్రం అలాంటి పరిస్థితి కనిపించటం లేదు. బీజేపీతో పాటు కొత్త పార్టీలు కూడా కొన్ని నియోజకవర్గాల్లో ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం కనిపిస్తోంది. ఆయా పార్టీల అధినేతలు కూడా పబ్లిక్ లో తెగ తిరిగేస్తున్నారు. ఫలితంగా ఈసారి ఫలితాలు ఎలా ఉండబోతాయనేది అందరిలోనూ ఉత్కంఠను రేపుతోంది.ఈ ఎన్నికల కోసం బీఆర్ఎస్ 114మంది అభ్యర్థులను ప్రకటించింది.త్వరలోనే రెండో




జాబితాను విడుదల చేయబోతుంది. ఇప్పటికే అభ్యర్థులు ప్రచారం షురూ చేశారు. పార్టీలోని కీలక నేతలైన కేటీఆర్, హరీశ్ రావు వరుసగా జిల్లాల పర్యటనకు వెళ్తున్నారు. పార్టీ తలపెట్టిన బహిరంగ సభల్లో ప్రసంగిస్తూ... ప్రతిపక్ష పార్టీలపై విమర్శలు దాడిని మొదలుపెట్టారు. మరోసారి బీఆర్ఎస్ పట్టం కట్టాలని చెబుతున్నారు. ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలను టార్గెట్ చేస్తున్నారు. త్వరలోనే పార్టీ అధినేత కేసీఆర్ కూడా రంగంలోకి దిగబోతున్నారు. అక్టోబరు 16వ తేదీన మేనిఫెస్టో ప్రకటించనుంది బీఆర్ఎస్.మరోవైపు ఈసారి ఎన్నికలను కాంగ్రెస్ అత్యంత సీరియస్ గా తీసుకుంది. ఇప్పటికే కీలకమైన హామీలను ప్రకటించిన జనాల్లోకి వెళ్తోంది. త్వరలోనే అభ్యర్థుల జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే పలు పార్టీలకు చెందిన నేతలకు కండువాలను కప్పింది. త్వరలోనే పార్టీలోని సీనియర్లు నేతలు... బస్సు యాత్రకు ప్లాన్ చేస్తున్నారు. కలిసిగట్టుగా పని చేసి... తెలంగాణ గడ్డపై హస్తం జెండాను ఎగరవేయాలి గట్టిగా భావిస్తున్నారు. పార్టీ హైకమాండ్ కూడా తెలంగాణపై గురి పెట్టింది. కీలకమైన సీడబ్ల్యూసీ భేటీ తో పాటు విజయభేరి సభతో తెలంగాణ ప్రజలకు స్పష్టమైన సందేశాన్ని ఇచ్చే ప్రయత్నం కూడా చేసింది.తెలంగాణలో తామే ప్రత్యామ్నాయం అని చెబుతూ వచ్చిన బీజేపీ... ఎన్నికల ఏడాదిలోకి వచ్చిన తర్వాత దూకుడు తగ్గిందనే వాదన ఉంది. ప్రధానంగా పార్టీ అధ్యక్షుడి మార్పుతో పాటు పలు పరిణామాలు ఆ పార్టీని ఇరకాటంలోకి నెట్టిసినట్లు అయిందనే వాదన గట్టిగా వినిపిస్తోంది. ఇదిలా ఉన్నప్పటికీ... వచ్చే ఎన్నికల కోసం గట్టిగా కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ప్రధాని మోదీ, అమిత్ షా, నడ్డా వంటి జాతీయ నేతలు తెలంగాణలో పర్యటించారు. ఇటీవలే పసుపు బోర్డు, ట్రైబల్ వర్శిటీతో పాటు కృష్ణా ట్రిబ్యునల్ ప్రకటించి... తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందనే విషయాన్ని బలంగా చెప్పే ప్రయత్నం చేస్తోంది. త్వరలోనే అభ్యర్థుల జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. వీరు ఈ మేరకు ప్రభావితం చేస్తారనేది ఆసక్తికరంగా మారింది.ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీ చేస్తామని స్పష్టం చేసింది. అయితే కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టుల మధ్య పొత్తు ఉండేలా కనిపిస్తోంది. ఆ దిశగా చర్చలు జరుగుతున్నాయి. ఇక బీజేపీ కూడా ఒంటరిగానే బరిలో ఉండనుంది. బీఎస్పీ, జనసేనతో పాటు తెలుగుదేశం పార్టీలు కూడా సింగిల్ గానే బరిలో ఉండేలా కనిపిస్తోంది. మరోవైపు వైఎస్ షర్మిల ఒంటరిగా బరిలో ఉంటారా..? కాంగ్రెస్ తో కలుస్తారా...? అన్నది తేలాల్సి ఉంది. మొత్తంగా చూస్తే... ముచ్చటగా మూడోసారి గెలిచి... హ్యాట్రిక్ కొట్టాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చూస్తుంటే... ఎలాగైనా ఈసారి పవర్ లోకి రావాలని కాంగ్రెస్ కసితో ఉంది. రెండు పార్టీలకు కాకుండా... తమకు ఒక్క ఛాన్స్ ఇవ్వాలని బీజేపీ అడుగుతోంది. ప్రజలను ఆలోచనలో పడేసే ప్రయత్నం చేస్తోంది. వైఎస్ఆర్టీపీ, బీఎస్పీ, జనసేన, టీడీపీ, తెలంగాణ జనసమితి పార్టీలు ఈసారి ఎలాంటి ప్రభావాన్ని చూపుతాయనేది కూడా కాస్త ఆసక్తికరంగానే ఉంటుంది. అయితే ఈ ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ గెలిస్తే... తెలంగాణలో మరోసారి తిరుగులేని రాజకీయ శక్తిగా మారుతుంది. దేశ రాజకీయాల్లోనూ కీలక పాత్ర అవకాశం ఉంటుంది. అది ఏ రూపంలో ఉంటుందనేది అప్పటి పరిస్థితులను బట్టి అంచనా వేయవచ్చు. ఇక కాంగ్రెస్ గెలిస్తే తెలంగాణ గడ్డపై హస్తం పార్టీకి తిరుగుండదు...! కానీ మరోసారి బోల్తా పడితే మాత్రం.. కథ కంచికే అన్నట్లు ఉంటుంది. తెలంగాణలో తామే అల్టర్నేట్ అంటున్న కమలనాథులు... అసెంబ్లీ ఫైట్ లో గట్టి పరీక్షనే ఎదుర్కోవాల్సి ఉంటుంది. వీటన్నింటికి సమాధానం దొరకాలంటే... ఆగాల్సింది ఫలితాలు వచ్చే వరకే...!

▶▶ మొదటిపేజీ తరువాయి

## జైల్లో చంద్రబాబు.. ప్రజల్లో వైసీపీ..

వర్కర్లు, ఫ్యామిలీ డాక్టర్లు, స్పెషలిస్ట్ డాక్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. వైద్యం నుంచి మందుల వరకు అన్ని ఉచితంగా ప్రజలకు అందించేలా ప్రజా ప్రతినిధులు తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వం తరపున సంప్రదించే అవకాశం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. 1నుంచి ఏపీకి జగనే ఎందుకు కావాలి చేపడుతున్నట్లు సిఎం ప్రకటించారు. ప్రజల ఆశీస్సులతో ఇదే ప్రభుత్వం మళ్లీ రావాలని, ప్రజలకు మరింత సేవ చేయడానికి, ప్రభుత్వాన్ని కొనసాగించాల్సిన అవసరాన్ని వివరించే కార్యక్రమం అని పేర్కొన్నారు. నవంబర్ 1నుంచి డిసెంబర్ 10 వరకు 40రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు.అక్టోబర్ 25వ తేదీ నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు 60రోజులకు పైగా రాష్ట్ర వ్యాప్తంగా మూడు ప్రాంతాల్లో బస్సు యాత్రలు చేపడుతున్నట్లు జగన్ చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సీనియర్ నాయకులంతా కలిసి యాత్ర చేపడతారన్నారు. ఎమ్మెల్యే అధ్యక్షతన మూడు ప్రాంతాల్లో ప్రతి రోజు మూడు మీటింగ్‌లు జరుగుతాయన్నారు.ఒక్కో రోజు అసెంబ్లీ నియోజక వర్గంలో పర్యటించి ప్రభుత్వం చేసిన మంచి, సామాజిక న్యాయం, మహిళా సాధికారత, మారిన విద్యా, వైద్యం, అభివృద్ధిని వివరిస్తామని చెప్పారు. ప్రతి రోజు సాయంత్రం మూడు ప్రాంతాల్లో మూడు బహిరంగ సభలు జరుగుతాయని చెప్పారు.బస్సు యాత్ర జరుగుతున్న సమయంలోనే డిసెంబర్ 11 నుంచి ఆడుదాం ఆంధ్రా ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. జనవరి 15 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం క్రీడా సంబరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామస్థాయిలో నైపుణ్యం ఉన్న వారిని గుర్తించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పారు.జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన నాలుగు కార్యక్రమాలు ప్రజలతో ముడిపడి ఉన్నవే కావడం గమనార్హం. సాధారణ ప్రచార కార్యక్రమాలకు భిన్నంగా వారితో మమేకయ్యేలా వీటిని తీర్చిదిద్దారు. తొలి దశలో ప్రజలకు మౌలిక అవసరమైన వైద్యంతో ప్రారంభించి ఆ తర్వాత తమ వ్యూహాన్ని అమలు చేసేలా ఏపీకి జగనే ఎందుకు కావాలి, బస్సు యాత్రలు, ఆడుదాం ఆంధ్రా వంటి కార్యక్రమాలను రూపొందించారు.మరోవైపు చంద్రబాబు నాయుడు ఎంత కాలం జైల్లో ఉంటారనే విషయంలో స్పష్టత లేదు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో బెయిల్ వచ్చినా ఇతర కేసుల్లో సమస్యలు రావనే గ్యారంటీ లేదు. అంగళ్లు కేసుతో పాటు ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫైబర్ గ్రిడ్ కేసులు బాబు మెడపై వేలాడుతున్నాయి. సుప్రీం కోర్టులో బాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై బాబుకు అనుకూలంగా నిర్ణయం రాకపోతే మరికొన్ని రోజుల పాటు జైల్లోనే ఉండాల్సి రావొచ్చు.అదే సమయంలో అధికార పార్టీ మాత్రం పూర్తిగా జనంలోనే ఉంటుంది. ప్రతి ఇంటిని సందర్శించేలా ప్రచార కార్యక్రమాలను రూపొందించింది. బాబు జైలు నుంచి బయటకు వచ్చి మళ్లీ పార్టీ కార్యక్రమాలను చేపట్టేసరికి పుణ్యకాలం కాస్త గడిచిపోతుందని వైసీపీ నేతలు అంచనా వేస్తున్నారు.

## వచ్చేది బీజేపీ రాజ్యమే

అన్నారు. గత పదేళ్లుగా కేసీఆర్ తన కుటుంబం కోసమే పని చేశారని అమిత్ షా అన్నారు. తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ చేశామని కేసీఆర్ చెబుతుంటారని, రైతుల ఆత్మహత్యల విషయంలో రాష్ట్రాన్ని నెంబర్ 1 గా కేసీఆర్ చేశారని అన్నారు. అవినీతి విషయంలోనూ నెంబర్ 1గా చేశారని అన్నారు.కేసీఆర్ ఎన్నికల గుర్తు కారు కానీ, ఆ కారు స్టీరింగ్ మాత్రం ఒవైసీ దగ్గర ఉంటుందని ఎద్దేవా చేశారు.మోదీ సర్కారు సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించి శత్రువులను తరిమి కొట్టింది. అదేవిధంగా మోదీ ప్రభుత్వం ఆర్టికల్ 370 ఎత్తివేసి కశ్మీర్‌కు విముక్తి కల్పించింది. ప్రతి పేద మహిళకు మోదీ గ్యాస్ సిలిండర్ ఇచ్చారు. దళితులు, గిరిజనుల కోసం మోదీ ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. రైతుల ఖాతాల్లో ఏటా రూ.6 వేలు వేస్తున్నాం. ఒడిశాలో పుట్టి పెరిగిన పేద గిరిజన మహిళను మోదీ రాష్ట్రపతిని చేశారుతెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే హైదరాబాద్ తో పాటు ప్రతి జిల్లాలో తెలంగాణ విమోచనా దినోత్సవం అధికారికంగా జరుపుతామని కేంద్రమంత్రి అమిత్ షా ప్రకటించారు. అదేవిధంగా గిరిజనులకు 3 ఎకరాల భూమి, రూ. 10 లక్షల దళిత బంధు హామీలు ఏమయ్యాయని కేసీఆర్ పై విమర్శల వర్షం గుప్పించారు.రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ గా నిలిచిందని అమిత్ షా కేసీఆర్ సర్కారుపై ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ స్టీరింగ్ మజ్లిస్ చేతిలోనే ఉందని, కేటీఆర్ ను సీఎం చేయాలన్నదే కేసీఆర్ సంకల్పమని కేంద్ర మంత్రి ఫైర్ అయ్యారు.తెలంగాణకు డబుల్ ఇంజిన్ సర్కార్ అవసరమని అమిత్ షా చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటే అక్కడా, ఇక్కడా మోదీయేనని అన్నారు. గిరిజన యూనివర్సిటీకి 10 ఏళ్లుగా కేసీఆర్ సర్కార్ ఎలాంటి స్థలాన్ని కేటాయించలేదని అమిత్ షా మండిపడ్డారుపసుపు రైతుల కోసం పసుపు బోర్డు ఏర్పాటు కాబోతోంది అమిత్ షా పేర్కొన్నారు. కృష్ణా జలాల వాటా కోసం ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసింది మోదీయేనని అమిత్ షా చెప్పుకొచ్చారు. కేసీఆర్‌ను గద్దె దించి బీజేపీకి అధికారం ఇచ్చేందుకు పిడికిలి బిగించండంటూ ప్రజలకు పిలుపునిచ్చారు అమిత్ షా..డిసెంబర్ 3న తెలంగాణలో బీజేపీ సర్కార్ ఏర్పడుతుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రానికి డబుల్ ఇంజిన్ సర్కార్ అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. బీజేపీ సర్కార్ వస్తే విమోచన దినోత్సవం ప్రతీ జిల్లాలో నిర్వహిస్తామని చెప్పారు.డిసెంబర్ 3న తెలంగాణలో బీజేపీ సర్కార్ ఏర్పడుతుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రానికి డబుల్ ఇంజిన్ సర్కార్ అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. బీజేపీ సర్కార్ వస్తే విమోచన దినోత్సవం ప్రతీ జిల్లాలో నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణకు డబుల్ ఇంజిన్ సర్కార్ అవసరమని.. డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటే అక్కడా, ఇక్కడా మోదీయే ఉంటారంటూ వివరించారు. పదేళ్లుగా గిరిజన వర్శిటీ తెలంగాణాలో ఏర్పాటు చెయ్యాలని మోదీ ప్రయత్నిస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం స్థలమే ఇవ్వలేదని అమిత్ షా ఆరోపించారు. తెలంగాణలో ఇప్పటికీ రజాకర్ల పోకడలు పోలేదని విమర్శించారు అమిత్‌షా. ఈనాటి రజాకార్ల నుంచి తెలంగాణను కాపాడేది బీజేపీ మాత్రమే అంటూ నినదించారు. కేటీఆర్‌ని సీఎం చెయ్యడమే కేసీఆర్ లక్ష్యమన్నారు అమిత్‌షా. 2014 నుంచి సీఎం అదే పనిలో ఉన్నారని విమర్శించారు. తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్ కావాలన్నారు షా. డిసెంబర్ 3న తెలంగాణలో ఎగరబోయేది బీజేపీ జెండానే అంటూ అమిత్ షా ధీమా వ్యక్తంచేశారు.కృష్ణా జలాల పంపిణీ కోసం కేసీఆర్ చేసిన ప్రయత్నం ఏమీ లేదంటూ అమిత్‌షా ఫైర్ అయ్యారు. తెలంగాణకు న్యాయం చేసేలా ట్రిబ్యునల్ ఏర్పాటు చేసింది మోదీ మాత్రమేనన్నారు. తెలంగాణలో అధికారంలో ఉన్న పార్టీని నడిపిస్తోంది కేసీఆర్ కాదు.. మజ్లిస్ పార్టీ పెద్దలంటూ అమిత్ షా విమర్శించారు. కారు, స్టీరింగ్ అంటూ తనదైన స్టయిల్లో వ్యంగ్యంగా మాట్లాడారు.తెలంగాణ నెం.1 అంటూ పదేపదే బీఆర్ఆర్ నేతలు చెబుతున్నారని, కానీ, అవినీతిలో, మహిళలపై దాడుల్లో, రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ నెం.1గా నిలిచిందంటూ అమిత్‌షా పేర్కొన్నారు.

**ప్రతి జిల్లాలో తెలంగాణ విమోచన దినోత్సవం**

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే హైదరాబాద్ తో పాటు ప్రతి జిల్లాలో తెలంగాణ విమోచనా దినోత్సవం అధికారికంగా జరుపుతామని కేంద్రమంత్రి అమిత్ షా ప్రకటించారు. అదేవిధంగా గిరిజనులకు 3 ఎకరాల భూమి, రూ. 10 లక్షల దళిత బంధు హామీలు ఏమయ్యాయని కేసీఆర్ పై విమర్శల వర్షం గుప్పించారు.

**ఆదిలాబాద్ సభలో ఈటల సంచలన వ్యాఖ్యలు**

ఆదిలాబాద్ సభలో ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఎక్కడా 24 గంటల కరెంట్ రావడం లేదని పేర్కొంటూ.. రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.ఎక్కడైనా వచ్చినట్టు నిరూపిస్తే రాజీనామా చేస్తానంటూ సవాల్ విసిరారు.

## బంజారాహిల్స్ లో భారీగా నగదు పట్టివేత

**జయభేరి, హైదరాబాద్**

ఎన్నికలకోడ్ నేపథ్యంలో పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టారు. మంగళవారం నాడు బంజారాహిల్స్లో భారీగా నగదు పట్టుకున్నారు. కారులో తరలిస్తున్న రూ.3.25 కోట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో కారులో వున్న ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ఇజ్రాయిల్, హమాస్ మధ్య యుద్ధం
## ఆయిల్ పై మరింత భారం

**జయభేరి, న్యూఢిల్లీ, అక్టోబరు 10**



గత వారాంతంలో ప్రపంచంలో మరో యుద్ధం మొదలైంది. తూర్పు యూరప్‌లో రష్యా-ఉక్రెయిన్ వార్ ఏడాదిన్నరగా కొనసాగుతూనే ఉంది, ఇప్పుడు పశ్చిమాసియాలో కొత్త యుద్ధం మొదలైంది. ఈ టెన్షన్ ముడి చమురు ధరలకు మంట పెట్టింది.పశ్చిమాసియా ప్రాంతం మొత్తం ప్రపంచానికి చాలా ముఖ్యం. ప్రపంచ ముడి చమురు అవసరాల్లో మూడింట ఒక వంతు ఈ ప్రాంతం నుంచే సప్లై అవుతుంది. ఇజ్రాయెల్‌పై హమాస్ గ్రూప్ దాడుల తర్వాత, పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ అస్థిరంగా మారింది. ఎవరూ ఊహించని విధంగా హమాస్ సాయుధ దళాలు విరుచుకుపడ్డాయి. గత 50 ఏళ్లలో ఇజ్రాయెల్ చరిత్రలో ఇదే అత్యంత భయంకరమైన దాడిగా విశ్లేషకులు భావిస్తున్నారు.ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో రెండు వైపులా వెయ్యికి మందికిపైగా చనిపోయారు. మరణించిన వారిలో మహిళలు, పిల్లలు, వృద్ధులు కూడా ఉన్నారు. హమాస్, 100 మందికి పైగా ఇజ్రాయెలీలను బందీలుగా పట్టుకుంది. సరిహద్దు పట్టణాల్లోని వీధుల్లో శవాల గుట్టలు కనిపిస్తున్నాయి. హమాస్ దాడి తర్వాత ఇజ్రాయెల్ అధికారికంగా యుద్ధం ప్రకటించింది. ఈ యుద్ధానికి సంబంధించి ప్రపంచం మొత్తం రెండు జట్లుగా విడిపోయినట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం, యుద్ధం త్వరగా ముగిసే సూచనలు కనిపించడం లేదు.బ్లూమ్‌బెర్గ్ న్యూస్ ప్రకారం, పశ్చిమ ఆసియాలో యుద్ధం ప్రారంభమైన తర్వాత ముడి చమురు ధరలు ఒక్కసారే 5 శాతం వరకు పెరిగాయి. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (WTI) బ్యారెల్‌కు 5.11 శాతం పెరిగి 87.02 డాలర్లకు చేరుకుంది. బ్రెంట్ క్రూడ్ 4.99 శాతం పెరిగి బ్యారెల్‌కు 88.76 డాలర్లకు చేరుకుంది. ప్రస్తుతం, బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ 3.20 డాలర్లు (3.28%) పెరిగి 87.78 డాలర్ల వద్దకు చేరగా, బ్యారెల్ WTI క్రూడ్ ఆయిల్ 3.40 డాలర్లు (3.58%) పెరిగి 86.19 డాలర్ల వద్ద ఉంది. రష్యా, సౌదీ అరేబియా నుంచి ఉత్పత్తి కోతలతో ఇటీవల ముడి చమురు ధరలు మండిపోయాయి. చమురు ఎగుమతులపై ఆంక్షలను రష్యా సడలించడంతో, క్రూడాయిల్ రేట్లు గత వారంలో కూల్ అయ్యాయి. గత వారంలో, బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ సుమారు 11 శాతం తగ్గింది, WTI ఫ్యూచర్స్ దాదాపు 8 శాతం క్షీణించింది. ఈ ఏడాది మార్చి తర్వాత, ఒక్క వారంలో ముడిచమురు రేట్లు ఇంతలా తగ్గడం ఇదే అతి తొలిసారి. ఇప్పుడు, ఇజ్రాయెల్-హమాస్ పెడుతున్న టెన్షన్‌తో క్రూడ్ ఆయిల్‌లో అప్‌ట్రెండ్ మళ్లీ మొదలైంది.నిజానికి, ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడి ఇరాన్‌తో ముడిపడి ఉంది. ఈ దాడిలో ఇరాన్ ఇంటెలిజెన్స్ ప్రత్యక్ష ప్రమేయం ఉందనే ఆరోపణలున్నాయి. తమకు ఇరాన్ తోడ్పాటు అందించిందని హమాస్ గ్రూప్ కూడా అధికారికంగా ప్రకటించింది. యుద్ధాన్ని ఇరాన్ ప్రేరేపిస్తోందని ఇజ్రాయెల్ కూడా ఆరోపించింది. ఇజ్రాయెల్‌పై దాడి తర్వాత ఇరాన్‌లో భారీగా సంబరాలు జరిగాయి. ఇరాన్, హమాస్‌ను ప్రశంసించింది కూడా. ముడి చమురును ఉత్పత్తి చేసే ప్రధాన దేశాల్లో ఇరాన్ కూడా ఒకటి. ఇప్పుడున్న పరిస్థితుల్లో, ఇరాన్ నుంచి క్రూడ్ సప్లై మళ్లీ నిలిచిపోతుందని మార్కెట్ భయపడుతోంది. ఆ భయమే ముడి చమురు ధరల్లో మంట పెట్టింది.

▶▶ మొదటిపేజీ తరువాయి

## చంద్రయాన్ ముగిసింది

ఇస్రో ప్రకటించింది. నింగిలోకి వ్యోమగాములు వెళ్లి రావడానికి క్రూ మాడ్యూల్ అత్యంత కీలకం. ఈ మేరకు క్రూ మాడ్యూల్ పరీక్షకు ఇస్రో సిద్ధమవుతోంది. త్వరలోనే క్రూ మాడ్యూల్‌ను ఇస్రో పరీక్షించబోతోంది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్3 మిషన్‌లోని విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్ లు ఇక మేల్కొంటాయన్న ఆశలు సన్నగిల్లుతున్నాయి. ఈ విషయాన్ని ప్రముఖ అంతరిక్ష శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ ఏఎస్ కిరణ్ కుమార్ తెలిపారు. ల్యాండర్, రోవర్ లు ఇంకా నిద్రాణస్థితి నుంచి బయటకు రావడం లేదని, సెప్టెంబర్ 22వ తేదీన చంద్రుడిపై సూర్యోదయం అయినప్పటికీ ల్యాండర్, రోవర్లు ఇంకా మేల్కొవడం లేదన్నారు. ఇస్రో వాటిని మేల్కొలిపేందుకు ప్రయత్నిస్తున్నా.. ఫలితం లేదన్నారు. భారత్ ప్రతిష్టాత్మకంగా పంపిన చంద్రయాన్3 ప్రాజెక్టు ఇక ముగిసినట్లేనని ఆయన అభిప్రాయపడ్డారు. గగన్‌యాన్ మిషన్‌కు చెందిన టెస్ట్ వెహికల్ అబోర్ట్ మిషన్1 (టీవీడీ1) రూపుదిద్దుకుంది. టీవీడీ1 మాడ్యూల్‌ను లాంచింగ్ కాంప్లెక్స్‌కు చేర్చారు. టీవీడీ1మాడ్యూల్ నిర్మాణం తుది దశలో ఉన్నట్లు ఇస్రో తెలిపింది. ఈ మాడ్యూల్ 17 కిలోమీటర్ల ఎత్తుకు వెళ్లిన తర్వాత.. అబార్ట్ సీక్వెన్స్‌లో భాగంగా మళ్లీ భూమి మీదకు వస్తుంది. పారాచూట్ల సాయంతో అది దిగుతుంది. శ్రీహరికోట నుంచి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న సముద్ర ప్రాంతంలో ఆ మాడ్యూల్ ల్యాండ్ అవుతుంది. ఆ మాడ్యూల్‌కు చెందిన ఫొటోలను ఇస్రో తన సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్టు చేసింది. క్రూ మాడ్యూల్ పీడనం ఉండదు. వాటిలోనే వ్యోమగాములు నింగిలోకి వెళ్తారు. అయితే ప్రస్తుతం టెస్టింగ్ కోసం ఆ మాడ్యూల్‌ను నింగిలోకి పంపి, మళ్లీ భూమిపై దించనున్నారు. ఈ పరీక్ష సమయంలో క్రూ మాడ్యూల్ బంగాళాఖాతంలో ల్యాండ్ అవుతుంది. సముద్రం నుంచి ఇండియన్ నేవీ ఆ మాడ్యూల్ మెషన్‌ను తీసుకురానున్నట్లు ఇస్రో ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం క్రూ మాడ్యూల్‌ను బెంగుళూరులోని ఇస్రో సెంటర్‌లో టెస్టింగ్ చేశారు. టెస్ట్ ఫ్లయిట్ సక్సెస్ అయిన తర్వాత గగన్‌యాన్ మిషన్ చేపట్టనున్నారు.ఒక వేళ మేల్కోవాల్సి ఉంటే ఇప్పటికే అది జరిగి ఉండేదన్నారు. ఇక విక్రమ్, ప్రజ్ఞాన్ నిద్రాణ స్థితి నుంచి బయటకు వచ్చే అవకాశం లేదని అన్నారు. చంద్రయాన్3 నుంచి అనుకున్న ఫలితం ఇప్పటికే వచ్చిందని, ఏ దేశానికి సాధ్యం కాని రీతిలో దక్షిణ ధ్రువంపై చంద్రయాన్3 కాలుమోపిందని స్పేస్ కమిషన్ మెంబర్ అయిన ఏఎస్ కిరణ్ కుమార్ తెలిపారు. చంద్రుడి దక్షిణ ధ్రువం నుంచి ఎంతో విలువైన సమాచారం ఇస్రోకు అందిందన్నారు. ఆ సమాచారం కచ్చితంగా ఉపయోగపడుతుందని చెప్పారు. తదుపరి చేపట్టే ప్రాజెక్టుల్లో విజ్ఞానపరంగా, ప్లానింగ్ పరంగా ఆ ప్రాంతానికి సంబంధించి ఈ సమాచారం ఎంతో ఉపయోగపడుతుందని కిరణ్ కుమార్ తెలిపారు.

# దసరాకు ఆర్టీసీ ఆఫర్లు

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 10**




దసరా పండుగకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) బస్సుల్లో మీరు ప్రయాణిస్తున్నారా!? కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సొంతూళ్లకు వెళ్తున్నారా!? అయితే మీరు రూ.11 లక్షల నగదు బహుమతులు గెలుపొందే అద్భుత అవకాశాన్ని కల్పిస్తోంది ప్రభుత్వ రంగ సంస్థ టీఎస్ఆర్టీసీ. అందుకు మీరు చేయాల్సిందల్లా ఒక్కటే.. ప్రయాణం పూర్తయ్యాక టికెట్ వెనుకాల మీ పూర్తి పేరు, ఫోన్ నంబర్‌ని రాసి బస్టాండ్లలో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్సుల్లో వాటిని వేయడమే. ఈ లక్కీ డ్రాలో గెలుపొందిన ప్రయాణికులకు రూ.11 లక్షల నగదు బహుమతులు అందించనుంది. ప్రతి రీజియన్ కు ఐదుగురు పురుషులు, ఐదుగురు మహిళలు.. మొత్తం 110 మందికి ఒక్కొక్కరికి రూ.9900 చొప్పున బహుమతులను ఇవ్వనుంది.ఈ నెల 21 నుంచి 23 తేది వరకు, మళ్లీ 28 నుంచి 30 తేదిల్లో టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారందరూ ఈ లక్కీ డ్రాలో పాల్గొనవచ్చు. ఆయా తేదిల్లో ప్రయాణం పూర్తయ్యాక టికెట్ వెనకాల పేరు, వారి ఫోన్ నంబర్‌ను రాసి.. వాటిని బస్టాండ్లలో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్ లలో వేయాలి. బస్టాండ్లు, ప్రయాణికుల రద్దీ ప్రాంతాల్లో పురుష, మహిళలకు వేర్వేరుగా డ్రాప్ బాక్స్ లను సంస్థ ఏర్పాటు చేయనుంది. లక్కీ డ్రా అనంతరం డ్రాప్ బాక్స్ లను సంబంధిత ఆర్ఎం కార్యాలయాలకు చేర్చి.. ప్రతి రీజియన్ పరిధిలో లక్కీ డ్రా నిర్వహించి 10 మంది చొప్పున విజేతలను అధికారులు ఎంపికచేస్తారు. మొత్తం 11 రీజియన్ లలో కలిపి 110 విజేతలను ఎంపిక చేస్తారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా విజేతలకు నగదు బహుమతులను అందజేస్తారు.

రాఖీ పౌర్ణమి స్ఫూర్తితో దసరా, దీపావళి, సంక్రాంతి, తదితర పండుగలకు లక్కీ డ్రా నిర్వహించాలని సంస్థ నిర్ణయించింది.'తెలంగాణలో బతుకమ్మ, దసరా చాలా పెద్ద పండుగలు. ఈ పర్వదినాల్లో పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. వారిలో కొంతమందికి రాఖీ పౌర్ణమి మాదిరిగా లక్కీ డ్రా నిర్వహించి బహుమతులను సంస్థ అందజేయనుంది. ఈ నెల 21 నుంచి 23 తేది వరకు, మళ్లీ 28 నుంచి 30 తేదిల్లో టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ ఈ లక్కీ డ్రాలో పాల్గొనవచ్చు. ఆయా తేదిల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు ఈ లక్కీ డ్రాకు అర్హులే.

టికెట్ వెనకాల పేరు, ఫోన్ నంబర్ రాసి డ్రాప్ బాక్స్ లలో వాటిని వేయాలి. ప్రతి బస్టాండ్, ప్రయాణికుల రద్దీ ప్రాంతాల్లో డ్రాప్ బాక్స్ లను సంస్థ ఏర్పాటు చేస్తుంది. రాఖీ పౌర్ణమి లాగే దసరా లక్కీ డ్రాలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేస్తారని ప్రభుత్వ రంగ సంస్థ అయిన టీఎస్ఆర్టీసీ ఆశిస్తోంది'. అని టీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ తెలిపారు.దసరా లక్కీ డ్రాకు సంబంధించిన పూర్తి వివరాలకు టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040 69440000, 040 23450033ను సంప్రదించాలని ఆయన సూచించారు. బతుకమ్మ, దసరాకు సొంతూళ్లకు వెళ్లే వారికి ఇబ్బందులు కలగకుండా టీఎస్ఆర్టీసీ చర్యలు తీసుకుంటోందని, ప్రయాణికుల సౌకర్యార్థం 5265 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు. ఈ నెల 13 నుంచి 24వ తేది వరకు ఈ ప్రత్యేక బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని వివరించారు. ప్రయాణికుల రద్దీని బట్టి మరిన్ని ప్రత్యేక బస్సులను నడపాలని అధికారులకు ఆదేశించామని తెలిపారు.




# జగన్ పై నక్కా విమర్శలు

**జయభేరి, విజయవాడ అక్టోబరు 10**

సీఎం జగన్ పై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు తీవ్ర విమర్శలు చేశారు. చంద్రబాబు అరెస్ట్ తనకు తెలియదని జగన్ చెప్పడం అతని మానసిక స్థితికి నిదర్శనమని ఆరోపించారు. జగన్‌లోని సైకోయిజానికి తోడు పిచ్చికూడా బాగా ముదిరినట్టుందని మండిపడ్డారు. జగన్ జైల్లో ఉన్నప్పుడు అతని తల్లి, చెల్లి తప్ప ఎవరూ మాట్లాడలేదని తెలిపారు. చంద్రబాబు అరెస్టుపై ప్రజల్లో వ్యక్తమవుతున్న ఆగ్రహావేశాల నుంచి తప్పించుకోవడానికే జగన్ నంగనాచి కబుర్లు చెబుతున్నాడని నక్కా ఆనంద్ బాబు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ లేకుండా చేయడమంటే.. చంద్రబాబుని అన్యాయంగా జైలుకు పంపినంత తేలిక్కాదు జగన్ పై ఆనంద్ బాబు ఫైరయ్యారు. ప్రత్యేక హోదా సాధిస్తానని చెప్పి.. కేసుల భయంతో మోడీ, అమిత్ షా కాళ్లు పట్టుకోవడమేనా జగన్ విశ్వసనీయత అని దుయ్యబట్టారు. తల్లి, చెల్లిని తరమేసి.. బాబాయిని చంపి బాత్రూములో పడుకోబెట్టడమేనా జగన్ విశ్వసనీయత అని విమర్శించారు. సొంత బాబాయ్ కూతురు రాష్ట్రంలో తనకు న్యాయం జరగదంటూ సుప్రీంకోర్టు తలుపు తట్టడమేనా జగన్ సాధించిన విశ్వసనీయత అని అన్నారు. తండ్రి చావుకి రిలయన్స్ సంస్థే కారణమని చెప్పి... ముఖ్యమంత్రయ్యాక అదే సంస్థ వైస్ ఛైర్మన్ కు రాజ్యసభ సభ్యత్వం ఇవ్వడమేనా జగన్ విశ్వసనీయత అని నక్కా ఆనంద్ బాబు ఆరోపించారు.

# ఆ త్యాగాల పునాదుల మీద రాష్ట్రం ఏర్పడితే

## ఆ ఫలితాలు అనుభవిస్తుంది కేసీఆర్ ఆయన కుటుంబం

**జయభేరి, ఆదిలాబాద్ :**



ఆదిలాబాద్ లో బీజేపీ జనగర్జన సభ కు ముఖ్యఅతిథిగా హాజరైన అమిత్ షా. ఈ సమావేశంలో పాల్గొన్న ఈటల రాజేందర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం కోసం 24 గంటల సమయం నేషనల్ హైవే దిగ్బంధం చేసిన వారిలో ఇక్కడికి వచ్చిన వారు ఎంతో మంది ఉన్నారు. నేను చచ్చిపోయిన పర్లేదు నాతోటివారికైనా ఉద్యోగాలు వస్తాయని ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారు. ఆ త్యాగాల పునాదుల మీద రాష్ట్రం ఏర్పడితే ఆ ఫలితాలు అనుభవిస్తుంది కేసీఆర్, ఆయన కుటుంబం, వారి చుట్టాలు. మొన్న వచ్చిన వరదల్లో ఆదిలాబాద్ లో ఉన్న స్వర్ణవాగు, గడ్డనవాగు పొంగి పక్కనున్న పొలాలు అన్ని మునిగిపోయి నష్టపోయిన మహిళలు కార్చినకన్నీళ్లు ఇప్పటికీ మర్చిపోలేదు. కానీ వారికి ఒక్క రూపాయి కూడా కేసీఆర్ ఇవ్వలేదు కాని వేరే రాష్ట్రాల్లో మన డబ్బులు పంచిపెడుతున్నారు. 30 లక్షల మంది తెలంగాణ యువ కులకు అన్యాయం చేసింది కేసీఆర్. భర్తరఫ్ చేయాల్సింది టీఎస్పీఎస్సీని కాదు కేసీఆర్ ని. కెసిఆర్ ని గద్దెదించితేనే మనకు ఉద్యోగాలు వస్తాయి. అప్పటివరకు మనం నిద్రపోవద్దు. తెలంగాణ వస్తే తెలంగాణ ఆడబిడ్డలంతా లక్షాధికారులు అవుతారని కేసీఆర్ చెప్పారు. కానీ వడ్డీ లేని రుణాల పైసలు కూడా ఇవ్వడం లేదు. కేంద్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాల కింద వారి వాటా టన్నగా మూడు నెలలకు ఒకసారి ఇస్తున్నా.. నాలుగు సంవత్సరాలు అయినా కేసీఆర్ డబ్బులు ఇవ్వడం లేదు. బ్యాంకులలో మహిళా సంఘాల గ్రూపులు డిఫాల్టర్ గా మిగిలిపోతున్నారు. మహిళలు రుణాలు తీసుకోవడానికి వీలు కాకుండా పోవడానికి కారణం కేసీఆర్. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీ లేని రుణాల పైసలు చెల్లించే జిమ్మేదార్ మాది. వివోఏ లకు 5 వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. బిజెపి వస్తే మీకు అండగా ఉంటుంది. ధనిక రాష్ట్రం, రైతుల కోసం పుట్టిన, రైతుల కోసం పనిచేస్తున్న అని చెప్పిన కేసీఆర్ నాలుగున్నర సంవత్సరాలు అయినా రైతులకు రుణమాఫీ డబ్బులు విడుదల చేయలేదు. 7800 కోట్లకు రింగ్ రోడ్డు అమ్మి, మద్యం టెండర్లు వేసి, భూములు కుదువ పెట్టి డబ్బులు తెచ్చి రైతులకు రుణమాఫీ డబ్బులు ఇస్తున్నారు. పెన్షన్ సకాలంలో ఇవ్వడం లేదు. రైతుబంధు పూర్తి చేయలేదు. తెలంగాణ అప్పుల కుప్పగా మారింది.. దీని నుంచి బయటపడాలంటే.. తెలంగాణ బాగుపడాలంటే కెసిఆర్ ను బొంద పెట్టాలి. దళిత ముఖ్యమంత్రి ఇస్తానని మోసం చేసిన కేసీఆర్.. లక్షల కోట్ల రూపాయలు సంపాదించుకున్నారు. టిఆర్ఎస్ ఉన్నంతకాలం కెసిఆర్ ఆయన కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి అవుతారు తప్ప వేరే వారికి అవకాశం లేదు. 52 శాతం ఉన్న బీసీలు మూడు మంత్రి పదవులు మాత్రమే ఇచ్చారు. కేసీఆర్ కి బుద్ధి చెప్పాలంటే ఏకైక మార్గం భారతీయ జనతా పార్టీని గెలిపించండి. రేపటి బంగారు తెలంగాణకు బాటలు వేసే బాధ్యత బిజెపిది. డబుల్ బెడ్ రూమ్ రావాలన్నా, పెన్షన్ కొనసాగాలన్నా, చనిపోయిన కుటుంబానికి 5 లక్షల రూపాయలు రావాలన్న.. ఇచ్చే సత్తా శక్తి బిజెపికి మాత్రమే ఉంది. బిజెపిని గొప్ప మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను.

# మల్లారెడ్డి ఓ బఫూన్

## మైనంపల్లి

**జయభేరి, మల్కాజిగిరి :**

మంత్రి మల్లారెడ్డి పై మైనంపల్లి హనుమంత రావు తీవ్ర ఆరోపణలు గుప్పించారు. డబ్బుతో వచ్చి ఎంపి అయ్యాడు. 100 కోట్లు పెట్టి మంత్రి అయ్యాడు. అయన కాలేజీలు మొత్తం చెరువులోనే ఉన్నాయి. మల్లా రెడ్డి ఓ పెద్ద అవినీతి పరుడని ఆరోపించారు. చామకూర మల్లా రెడ్డి ఓ బఫూన్ మంత్రి...ఇంగితజ్ఞానం లేకుండా గల్లి లీడర్ గా తిరుగుతున్నాడు. అధికారం అడ్డుపెట్టుకుని నోట్ల కట్టలతో ఓట్లు కొనాలని చూస్తున్న మంత్రికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారు మల్కాజిగిరి ప్రజలు. మంత్రి మల్లారెడ్డి కాదు కబ్జాల మల్లారెడ్డి...అభద్రతా భావం తో తన వ్యక్తిగత భద్రతా సిబ్బందితో పాటు పోలీసు అధికారులను మార్చిన భయస్తుడు మల్లారెడ్డి. పోలీసుల అవినీతి చిట్టా బయట పెడతా... బారాసా కాలం చెల్లింది మల్కాజిగిరిలో లక్ష ఓట్ల మెజారిటీ తో కాంగ్రెస్ జెండా ఎగురవేసి తీరుతా. మల్కాజిగిరి ప్రజలను తక్కువ అంచనా వేయొద్దు...పథకాలన్నీ కమిషన్ల కోసం మాత్రమే. 30 శాతం కమిషన్ల కోసమే పథకాలు తెచ్చారు... ఈ ఎన్నికల్లో బారాస పతనం ఖాయం. గత ఐదు సంవత్సరాలుగా కోట్లాది రూపాయలతో మల్కాజిగిరి అభివృద్ధి చేసిన ఘనత నాదేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బి ఆర్ ఎస్ పార్టీ పతనమే ధ్యేయంగా ఎన్నికల్లో ప్రచారం నిర్వహించబోతున్నానని వెల్లడించారు.



# బోడుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా చింతల

**జయభేరి, మేడిపల్లి :**

నవంబర్లో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడం లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తుంది. అందులో భాగంగా బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలో కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ, ప్రజలకు, పార్టీకి సేవలు అందిస్తున్న సీనియర్ నాయకులు, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా చింతల శ్రీనివాస్ రెడ్డిని నియమించారు. నాపై నమ్మకం ఉంచి నాకు ఉపాధ్యక్ష బాధ్యతను ఇచ్చినందుకు రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, రాష్ట్ర పిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి, జిల్లా నాయకులు కొత్త కిషోర్ గౌడ్ లకు ధన్యవాదములు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్, బొమ్మ కళ్యాణ్, జిల్లా యూత్ పొన్నం తరుణ్ గౌడ్, నా తోటి కమిటీ పెద్దలు విశ్వం గుప్త, ఫకీరహరినాథ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి తోటకూర అశోక్ కుమార్ యాదవ్, బొమ్మకు శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు ఆకుతోట గీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

## - బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్ రెడ్డి

**జయభేరి, మేడిపల్లి:**



నవంబర్లో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడం లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తుంది. అందులో భాగంగా బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలో కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ, ప్రజలకు, పార్టీకి సేవలు అందిస్తున్న సీనియర్ నాయకులు, బోడుప్పల్ 7వ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ "హరినాథ్ రెడ్డి" బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అధికారికంగా నియమించబడ్డాడు. బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి చేతుల మీదుగా హరినాథ్ రెడ్డి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ... నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రజా క్షేమం కోసం పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ, రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడం కోసం అహర్నిశలు కృషి చేస్తానని, తనకు సహకరించిన పార్టీ సీనియర్ నాయకులకు, బోడుప్పల్ నగర కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులకు, పార్టీ శ్రేణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోటకూర అజయ్ యాదవ్, బొమ్మక్ కళ్యాణ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు కొత్త ప్రభాకర్ గౌడ్, విశ్వేశ్వర్ గుప్తా, సీనియర్ నాయకులు పోగుల వీరారెడ్డి, బాల్ రాజ్ గౌడ్, రాపోలు రామస్వామి, రాసాల కుమార్ యాదవ్, కుర్రి శివశంకర్, తోటకూర రాజు యాదవ్, తోటకూర అశోక్ యాదవ్, రాపోలు ఉపేందర్, నవీన్, మహిళా అధ్యక్షురాలు ఆకుతోట గీతారెడ్డి, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నం తరుణ్ గౌడ్, మేడ్చల్ యువజన అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, గణేష్ నాయక్, రాపోలు రాము, అరవింద్ గౌడ్, శ్రావణ్ రెడ్డి, అర్జున్ రెడ్డి, కొల్లు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బండారి విజయానికి సంపూర్ణ మద్దతు

**జయభేరి, ఉప్పల్ :**



అసోసియేషన్ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ఉప్పల్ నియోజకవర్గం BRS పార్టీ MLA అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. గత కొన్ని సంవత్సరాలుగా ఉప్పల్ నియోజకవర్గంలో గల టూ వీలర్ మెకానికులు ఆటోమొబైల్ షాప్ ల వారు డెంటింగ్ & పెయింటింగ్ వర్క్స్ వారందరం దాదాపు 3000 మంది సభ్యులందరం 8 అసోసియేషన్లను స్థాపించి ఉప్పల్ నియోజకవర్గంలో తగు సేవలు అందిస్తున్నామని తెలిపారు. అసోసియేషన్ మీటింగ్ ల కొరకు కొద్దిపాటి స్థలాన్ని కేటాయించమని బండారి లక్ష్మారెడ్డికి విన్నవించుకున్నారు. వారి సమస్యను విన్న బండారి లక్ష్మారెడ్డి వారి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అన్నివేళలా ఉప్పల్ నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటానని ధైర్యం చెప్పారు. టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు బండారి లక్ష్మారెడ్డి విజయానికి సంపూర్ణ మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్, జనరల్ సెక్రెటరీ నరేందర్ యాదవ్, Trasurer మహిపాల్ రెడ్డి, అడ్వైజర్ V ప్రతాప్ చారి, వైస్ ప్రెసిడెంట్ M జైపాల్ రెడ్డి, M నరసింహ యాదవ్, జాయింట్ సెక్రెటరీ A మహేందర్ చారి జాయింట్ Treasurer C.H మహేష్, ప్రతాప్ రెడ్డి, గణేష్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ నాగరాజు, శివ, సంతోష్, టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ నియోజకవర్గం అంటే లక్ష్మి కటాక్షం

**జయభేరి, హుస్నాబాద్ :**



ఎన్నికల శంఖారావం మోగిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అక్టోబర్ 15న మొదటి బహిరంగ సభ హుస్నాబాద్ లో నిర్వహించనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పరిశీలించడం జరిగింది. ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటి సభ పెట్టడం అంటే హుస్నాబాద్ ప్రజల మీద ఉన్న ప్రేమ, నమ్మకం. గత ఎన్నికల్లో మొదటి సభ నిర్వహించారు. అదేవిధంగా ఈసారి కూడా హుస్నాబాద్ నుంచి ప్రారంభించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. హుస్నాబాద్ నియోజకవర్గం అంటే లక్ష్మి కటాక్ష నియోజకవర్గం. మంచి జరుగుతుంది అని ఇక్కడ నిర్వహిస్తున్నారు. హుస్నాబాద్ పట్టణంలో సబ్స్టేషన్ వెనకాల ఉన్న ప్రదేశంలో సభ నిర్ణయించారు. కనీసం టికెట్లు ఇచ్చుకొనే పరిస్థితిలో లేదు కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ పరిస్థితి ఢిల్లీలో ఎక్కువ గల్లీలో తక్కువ వయా బెంగళూరు. మాటలు, డబ్బు మూటలు, కర్ఫ్యూలకు, మతకల్లోలాకు పెట్టింది పేరైన కాంగ్రెస్ మంటల ముఠాలతో ఎన్నికలు చేయాలనుకుంటున్నారు. అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు హుస్నాబాద్ లో జరిగాయి. 8 టిఎంసిలతో గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసుకున్నం. నీళ్లు వస్తే ప్రతి ఒక్కరు సంతోషం. ప్రతిపక్షాలు మాత్రం కన్నీళ్లు పెట్టుకుంటై. 2014, 18లలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, ఇవ్వని హామీలను కూడా నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్. ఏవయితే చెప్తారో దానిని పక్క చేసి చూపిస్తారు. పొత్తు పెట్టుకున్న పార్టీని పొట్టన పెట్టుకుందామని చూసింది కాంగ్రెస్ పార్టీ. 2004లో కాంగ్రెస్ పార్టీ పొత్తులో ఉన్న టిఆర్ఎస్ పార్టీని మోసం చేసింది. మూడు గంటలు కరెంటు రైతులకు సరిపోతుంది అన్న కాంగ్రెస్ కావాలా రైతుల మోటర్లకు మీటర్లు పెడుతున్న బిజెపి కావాల్నా, మూడు పంటలకు సరిపడా కరెంటు ఇస్తున్న కేసీఆర్ కావాలా. కాంగ్రెస్ ముఠా రాజకీయాలతో ఢిల్లీలో టికెట్ ల పంచాయితీ నడుస్తుంది. బీఆర్ఎస్ టికెట్ ప్రకటించి 50 రోజులైనా ఇప్పటికీ టికెట్లు ప్రకటించుకోని కాంగ్రెస్ పార్టీ. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రము దేశానికి ఆదర్శంగా నిలిచింది. ఒకటి కాదు అనేక పథకాలకు దేశానికి ఆదర్శంగా నిలిచింది. మూడోసారి కెసిఆర్ విజయం పక్క. ముఖ్యమంత్రి కెసిఆర్ మొదటి సభ విజయవంతం చేయాలి. మన మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి.



# బీఎల్ఆర్ గెలుపు ఖాయం

## - ఇందిరా గౌడ్

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజక వర్గంలో బీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ మహిళ నాయకులు ఇందిరా గౌడ్ అన్నారు. కాప్రాలో ఎర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆమె మాట్లాడుతూ... రాష్ట్రంలో కేసీఆర్ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. నాగ లక్ష్మి,ప్రకాష్, శ్రావణ్, స్వప్న, శ్రీమాన్, శేషా చర్యలు, ప్రవీణా చర్యలు, ప్రియదర్శిని, విద్యా తదితరులు పెద్ద ఎత్తున చేరారు.



# మృతుని కుటుంబానికి బిఎల్ఆర్ ఆర్థిక సహాయం

**జయభేరి, ఉప్పల్ :**

ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల్ నియోజకవర్గం BRS పార్టీ MLA అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. Dr.B.R అంబేద్కర్ కాలనీ లో నివాసముంటున్న చక్రపాణి ముదిరాజ్ తమ్ముడు అనారోగ్యంతో అకాల మరణం చెందినందున బండారి లక్ష్మారెడ్డి వారి మరణానికి చింతిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబానికి రూ.10000/ BLR ట్రస్టు ద్వారా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి బండారి లక్ష్మారెడ్డి ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తారని, ధైర్యం చెప్పి వారి కుటుంబానికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో BRS సీనియర్ నాయకులు నరసింహ ముదిరాజు, కాలనీ ప్రెసిడెంట్ అబ్బయ్య, B.A పౌలు, నరేష్, రుద్రాక్ష బాలరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్న డబ్బు స్వాధీనం

**జయభేరి, మేడిపల్లి :**

మేడ్చల్ జిల్లా, మేడిపల్లి పీఎస్ చెంగిచెర్ల వద్ద పోలీసుల తనిఖీలు.. గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్న 6,01,940 రుపాయల లెక్కచూపని డబ్బును పట్టుకున్న రాచకొండ ఎస్ఓటీ అధికారులు.. మేడిపల్లి పీఎస్ కు తరలింపు.. మేడ్చల్ జిల్లా మేడిపల్లి పీఎస్ పరిధి చెంగిచెర్ల ఐఓసీఎల్ వద్ద మల్కాజిగిరి ఎస్ఓటీ, మేడిపల్లి పోలీసులు ఒక కారును తనిఖీలు చేసి లెక్క చూపని ఆరు లక్షల రూపాయల అక్రమ నగదును స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ ఈస్ట్ మారేడుపల్లి కి చెందిన మహమ్మద్ ఉమర్ అనే వ్యక్తి తన కారులో నగదు తరలిస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు మల్కాజిగిరి ఎస్ఓటీ, మేడిపల్లి పోలీసులు జాయింట్ ఆపరేషన్ చేసి నగదును పట్టుకున్నారు. 6,01,940 రుపాయల నగదుతో పాటు ఒక విటారా బ్రెజ్జా కారు, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని నిందితుడిని మేడిపల్లి పోలీసులకు అప్పగించారు.

# డ్రైంకన్ డ్రైవింగ్ యువతి

## పోలీసులకు కనిపించిన చుక్కలు

**జయభేరి, హైదరాబాద్ :**

సికింద్రాబాద్ బోయిన్ పల్లి లో మద్యం మత్తులో ఓ యువతి పోలీసులకు చుక్కాలు చుపించింది..రెండు గంటల పాటు బోయిన్ పల్లి ప్రధాన రహదారి పై హంగామా సృష్టించడంతో పోలీసులు చివరికి ఆమెను పోలీస్టేషన్ కు తరలించారు..షాహెనాజ్ అనే ఈవెంట్ ఆర్గనైజర్ తన మిత్రులతో కలసి మద్యం సెవించి మద్యం మత్తులో వేగంగా కారును డ్రైవ్ చేసింది. జూబ్లిబస్ స్టేషన్ వద్ద వేగంగా ఇష్టం వచ్చినట్లుగా కారు నడపడం చూసి అనుమానం కలిగిన ట్రాఫిక్ పోలీసులు ఆ వాహానంను రెండు కిలో మీటర్లు వెంబడించారు. డయిమండ్ పాయింట్ వద్ద ఆపేందుకు యత్నించిన కానిస్టేబుల్ ను డీ కోట్టి వెళ్ళిపోవడంతో చివరికి తాడ్ బండ్ సమీపంలో కారును ట్రాఫిక్ పోలీసులు అడ్డుకున్నారు. వాహానం ఆపిన పోలీసులను నానా బూతులు తిడుతూ హంగామా సృష్టించడంతో పాటు..అడ్డువచ్చిన కానిస్టేబుళ్ళను తోసేసే ప్రయత్నం చేశారు. చివరికి రెండు గంటల పాటు హాంగామా సృష్టించగా బోయిన్ పల్లి మార్గంలో వాహానాలు నిలిచిపోయాయి. స్థానికులంత నచ్చజేప్పగా చివరికి రంగంలోకి దిగిన పోలీసులు, ఆమె తో పాటు అతని మిత్రున్ని పోలీస్టేషన్ కు తరలించారు. బ్రిత్ ఎనలైజర్ ద్వారా తనిఖీ చేయగా ఎకంగా 427 రీడింగ్ రావడంతో ట్రాఫిక్ పోలీసులు అవాక్కాయ్యారు. మొదటి సారి భారీ రీడింగ్ యువతి విషయంలో నమోదు కావడంతో ఇక న్యూసేన్స్ తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసును బుక్ చేశారు పోలీసులు..




# చీటింగ్ కేసులో జరీన్ ఖాన్‌కు ఊరట..!

బాలీవుడ్ బ్యూటీ జరీన్ ఖాన్‌కు భారీ ఊరట లభించింది. ఫ్రాడ్ కేసులో జారీ చేసిన అరెస్ట్ వారెంట్‌ను కోర్టు కోల్‌కతా మేజిస్ట్రేట్ వారెంట్‌ను రద్దు చేశారు. కోల్‌కతాలోని సీల్దా కోర్టు నటిపై వారెంట్‌ను జారీ చేసింది. నటిపై 2018లో కోసు నమోదైంది. దర్యాప్తు అధికారి కోల్‌కతాలోని సీల్దా కోర్టులో నటిపై చార్జ్‌షీట్ సమర్పించారు. అయితే, జరీన్ ఖాన్ బెయిల్ కోసం అప్పీల్ చేయకపోగా, కోర్టుకు సైతం హాజరు కాలేదు. పదేపదే గైర్హాజరు కావడంతో కోర్టు అరెస్ట్ వారెంట్‌ను జారీ చేసింది. 2018లో కోల్‌కతాలో జరిగిన దుర్గామాత పూజ కార్యక్రమంలో బాలీవుడ్ నటి ప్రదర్శన ఇవ్వాల్సి ఉంది. అయితే, ఆమె ముందుగా ఒప్పందం చేసుకున్న విధంగా ప్రదర్శనకు రాలేదు. దీంతో నిర్వాహకుల్లో ఒకరు జరీన్‌తో పాటు ఆమె మేనేజర్ మోసం చేసినట్లు పోలీస్ స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదు చేశారు. ఆ తర్వాత విచారణకు పిలువగా.. గైర్హాజరయ్యారు. విచారణ అనంతరం జరీన్‌పై ఆమె మేనేజర్‌పై చార్జిషీట్ దాఖలు చేసి.. మేనేజర్ కోర్టు ఎదుట హాజరై బెయిల్ కోరారు. జరీన్ మాత్రం కోర్టుకు హాజరు కాకపోవడంతో పాటు బెయిల్ కోసం ప్రయత్నించలేదు. దీంతో కోర్టు వారెంట్‌ను జారీ చేసింది. దీనిపై కోల్‌కతా కోర్టులో సవాల్ చేయగా.. నటికి అనుకూలంగా తీర్పును వెలువరించింది.



# బాలీవుడ్‌లో మరో భారీ ఆఫర్

దక్షిణాదిలో లేడీ సూపర్‌స్టార్‌గా చలామణీ అవుతున్నది అగ్ర కథానాయిక నయనతార. ఇటీవల విడుదలైన 'జవాన్' చిత్రంతో బాలీవుడ్‌లో అరంగేట్రం చేసి.. తొలి చిత్రంతోనే తిరుగులేని గుర్తింపును దక్కించుకుంది. దాంతో హిందీ చిత్రసీమలోని పలువురు అగ్ర దర్శకనిర్మాతలు నయనతారతో సినిమాలు చేసేందుకు ఆసక్తిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈ అమ్మడు బాలీవుడ్‌లో మరో భారీ ఆఫర్‌ను చేజిక్కించుకున్నట్లు వార్తలొస్తున్నాయి. వివరాల్లోకి వెళితే..'గంగూబాయి కతియావాడి' విజయం తర్వాత ప్రముఖ దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ 'బైజు భావ్రా' పేరుతో పీరియాడిక్ మ్యూజికల్ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కించబోతున్నారు. సంగీతప్రధానంగా 1950 నేపథ్యంలో జరిగే కథ ఇది. రణవీర్‌సింగ్, అలియాభట్ జంటగా నటించబోతున్నారు. ఈ సినిమాలో కీలకమైన రెండో నాయిక పాత్రలో నయనతారను ఎంపిక చేసే ఆలోచనలో సంజయ్‌లీలా భన్సాలీ ఉన్నట్లు సమాచారం. త్వరలో ఈ విషయమై అధికారిక ప్రకటన రానుందని తెలుస్తున్నది. నయనతార నటించిన తమిళ చిత్రం 'ఇరైవన్' తెలుగులో 'గాడ్' పేరుతో ఈ నెల 13న విడుదలకు సిద్ధమవుతున్నది.



# వెతికేవాళ్లను ఏమనాలి?

సమంత ప్రస్తుతం సినిమాలకు గ్యాప్ ఇచ్చి, విహారయాత్రల్లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. అయినా ఇన్‌స్టాని మాత్రం ఆమె వదలడంలేదు. తను ఎక్కడుంటే అక్కడ ఓ ఫొటో దిగి ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ అభిమానుల్ని ఖుషీ చేస్తున్నది. వీలు చిక్కినప్పుడల్లా తనకు ఇష్టమైన కొటేషన్స్‌ను పోస్ట్ చేస్తున్నది. అయితే ఈ భామ రీసెంట్‌గా ఇన్‌స్టాలో పెట్టిన ఓ పోస్ట్ ఇప్పుడు ఆసక్తిని రేకెత్తిస్తున్నది. 'దయా గుణాన్ని వ్యూహంగా కాకుండా.. జీవిత మార్గంగా అలవరుచుకునేవారికి హ్యాట్సాఫ్..' అంటూ సమంత తన పోస్ట్‌లో పేర్కొంది. సామ్ ఎవర్ని దృష్టిలోపెట్టుకొని ఈ పోస్ట్ పెట్టిందనేది ఇప్పుడు సాంఘిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది. దాంతో తన పోస్ట్‌పై వస్తున్న కామెంట్లపై సమంత స్పందించింది. 'ఒక మంచిమాట చెబితే అర్థం చేసుకొని ఆచరించటానికి ప్రయత్నించాలి. అంతేకానీ.. దాంట్లో కూడా పెడర్థాలు వెతికేవాళ్లను ఏమనాలి?' అంటూ సెటైర్ వేసింది సమంత.

## కొత్త లోకాన్ని పరిచయం చేసిన


# గణపథ్ ట్రైలర్

పూజ ఎంటర్టైన్మెంట్ ఇప్పటికే దూసుకుపోతున్న భారతీయ చిత్ర పరిశ్రమ లో మరో సంచలనానికి నాంది పలికింది. కొత్త తరహా ప్రపంచంలో వినూత్నమైన యాక్షన్ ను పరిచయం చేస్తూ విడుదల చేసిన గణపథ్ ట్రైలర్ ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తోంది. అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న గణపథ్ ట్రైలర్ ను మేకర్స్ విడుదల చేశారు. వినూత్నమైన యాక్షన్ తో కూడిన ఈ ట్రైలర్ చిత్ర వర్గాల తోంపారు, ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేసి, అక్టోబర్ 20న చిత్రం విడుదల కోసం ఎంతగానో ఎదురు చూసేలా చేసింది. టైగర్ ష్రాఫ్ తో పాటూ కృతి సనన్ మరియు అమితాబ్ బచ్చన్ ల కలయిక లో వచ్చిన ఈ చిత్రం పట్ల ప్రేక్షకుల్లో విపరీత అంచనాలు ఉన్నాయి. ఈ ఆసక్తిని మరింత పెంచేందుకు చిత్ర బృందం ట్రైలర్ ను విడుదల చేసింది. గణపథ్ ట్రైలర్ ప్రేక్షకులకు ఒక యాక్షన్ విందు ను అందివ్వనుంది. స్టన్నింగ్ విజువల్స్, ఉత్కంఠ రేపే పోరాట సన్నివేశాల తో పాటు, భారీ కాస్టింగ్ ఉండటం తో సినిమా పైన అంచనాలు పెరిగిపోయాయి. ఈ ట్రైలర్ ప్రేక్షకుల్ని ఒక పెయింటింగ్ లాంటి నూతన ప్రపంచం లోకి తీసుకెళ్లింది. భవిష్యత్తు ను వరల్డ్ క్లాస్ వి ఎఫ్ ఎక్స్ ద్వారా సృష్టించి ప్రేక్షకులకు ఒక అద్భుతమైన లోకంలో తీసుకెళ్లడానికి ఖర్చు కి నిర్మాతలు వెనుకాడలేదు. నిర్మాత జాకీ భగ్నని సినిమాలో క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా తెరకెక్కించారు. ఈ సందర్భంగా నిర్మాత జాకీ భజ్నని మాట్లాడుతూ, " గణపథ్ ట్రైలర్ కు, ఫస్ట్ సాంగ్ కు వస్తున్న ఈ పాజిటివ్ రెస్పాన్స్ చూస్తుంటే పడ్డ కష్టం అంతా మర్చిపోయి, ప్రేక్షకుల అంచనాలు అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది. అక్టోబర్ 20న విడుదల కానున్న సినిమా ను కూడా ఇలాగే ఆదరిస్తారని, నమ్మకంగా ఉంది." అన్నారు. గణపథ్ ట్రైలర్ ను చూసిన ప్రేక్షకులు టైగర్ ష్రాఫ్ మ్యాచో ఫైట్స్, కృతి సనన్ చేసిన స్టన్నింగ్ యాక్షన్, లెజెండ్ అమితాబ్ బచ్చన్ ముఖ్య పాత్రలో ఉండటంతో అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. గణపథ్ : ఏ హీరో ఇస్ బార్న్ ప్రసిద్ధ పూజ ఎంటర్టైన్మెంట్, గుడ్ కో తో కలిసి వికాస్ బహ్ల్ దర్శకత్వంలో దేనికి రాజీ పడకుండా నిర్మించారు. ఈ చిత్రాన్ని వశు భగ్నాని, జాకీ భాగ్నని, దీప్శిక దేష్ముఖ్, మరియు వికాస్ బహ్ల్ కలిసి నిర్మించారు. దసరా కానుకగా ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 20న హిందీ, తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో భారీ ఎత్తున విడుదల కి సిద్ధం అవుతోంది.



# నవంబర్ 3న సిద్ధమైన `మా ఊరి పొలిమేర 2`

కొత్తకాన్సెప్ట్, డిఫరెంట్ నేపథ్య చిత్రాలను మన తెలుగు ఆడియన్స్ ఎప్పుడూ ఆదరిస్తుంటారు. ఆ కోవలోనే వచ్చిన వైవిధ్యమైన చిత్రం 'మా ఊరి పోలిమేర. ఈ చిత్రం ఆడియన్స్ ను ఎంతగానో ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ చిత్రం హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతోంది. అయితే ప్రస్తుతం మా ఊరి పోలిమేరకు సీక్వెల్ గా రాబోతున్న చిత్రం 'మా ఊరి పోలిమేర 2" చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణనంతర పనులను జరుపుకుంటోంది. ఈ చిత్రం నవంబరు 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్ లో విడుదలకు సిద్ధమైంది. అయితే ఈ చిత్రాన్ని చూసి ఎంతగానో నచ్చిన ప్రముఖ పంపిణీదారుడు వంశీ నందిపాటి ఈ చిత్ర హక్కులను ఫ్యాన్సీ రేటుతో కొనుగోలు చేసి ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. శ్రీకృష్ణ క్రియేషన్స్ బేనర్ పై గౌరు గణబాబు సమర్పణలో గౌరికృష్ణ నిర్మాతగా రూపొందుతున్న ఈ చిత్రానికి డా.అనిల్ విశ్వనాథ్ దర్శకుడు. సత్యం రాజేష్, డా. కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను, రాకెండ్ మౌళి, బాలాదిత్య, సాహితి దాసరి, రవి వర్మ, చిత్రం శ్రీను, అక్షత శ్రీనివాస్ ముఖ్య పాత్రల్లో నటించారు. ఈ సందర్భంగా నిర్మాత గౌరికృష్ణ మాట్లాడుతూ...``మా ఊరి పొలిమేర` మొదటి పార్ట్ ఎంతటి ఘనవిజయం అందుకుందో అందరికీ తెలిసిందే. సెకండ్ పార్ట్ పై ఇప్పటికే భారీ అంచానాలు ఏర్పడ్డాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగా ఎక్కడా రాజీ పడకుండా భారీ బడ్జెట్ తో చేశాం. ఇటీవల విడుదలైన టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. నవంబర్ 3న మా చిత్రాన్ని గ్రాండ్ గా థియేటర్స్ లో రిలీజ్ చేస్తున్నాం`` అన్నారు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com